పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (ఆం.ప్ర)
MISSION FOR ELIMINATION OF POVERTY IN MUNICIPAL AREAS
Department of Municipal Administration & Urban Development, GoAP

# మిషన్ డైరెక్టర్, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ వారి ఉత్తర్వులు

ప్రస్తుతం: శ్రీ పి.చిన్న తాతయ్య,
మిషన్ డైరెక్టర్

ఆర్.సి.నెం.539/ఏ పి మెప్మా/డి1/2016-17 దిః24-11-2016

విషయం: మెప్మా – దీన్ దయాళ్ అంత్యోదయ యోజనా జాతీయ పట్టణ జీవనోపాధుల పథకం (ఎన్. యు. ఎల్ . ఎమ్) – 2016-17 – సంవత్సరంలో స్లమ్ సమాఖ్య లను బలోపేతం చేయడానికి అవసరమైన నిధుల విడుదలను – గురించి .

సూచిక : 2016-17 ఆర్థిక సంవత్సర యాక్షన్ ప్లాన్ ప్రకారం .

-::-

**ఉత్తర్వులు:**

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ గత 10 సంవత్సరాల నుండి పట్టణ పేదరిక నిర్మూలన కొరకు చాలా కార్యక్రమాలను చేపట్టటం జరిగింది. దీన్ దయాళ్ అంత్యోదయ యోజనా జాతీయ పట్టణ జీవనోపాధుల పథకం (ఎన్. యు. ఎల్ . ఎమ్) ఆంధ్ర ప్రదేశ్ మెప్మా ద్వారా పట్టణాలలోని పేద, నిరుపేదలను గుర్తించి వారిని చైతన్య పరచి, స్వయం సహాయక సంఘాలు గా ఏర్పాటు చేసి, వాటిని ఎలా నడుపుకోవాలనే విధి విధానాలపై వివిధరకాల శిక్షణ కార్యాక్రమాలను జరపి అవి బలోపేతం అయిన తార్వత ,వాటిని స్లమ్ సమైఖ్యలు గా ఏర్పాటు చేయడమైనది. అందులో భాగం గా సమాఖ్యలు గా ఏర్పడి రిజిస్ట్రేషన్ అయిన సమాఖ్యలకు, ఈ సంవత్సరానికి అనగా 2016-17 కు స్లమ్ సమైఖ్యల లో వివిధ రకాలైన శిక్షణ కార్యక్రమాల ద్వారా స్లమ్ సమాఖ్యలను బలోపేతం చేయుటకు జిల్లాలకు నిధులను విడుదల చేయవలెను.

స్లమ్ సమాఖ్యలలో గల కార్య నిర్వహణ కమిటి కి మరియు పధాదికారులకు స్లమ్ సమాఖ్యలను ఎలా నడుపుకోవాలి, పుస్తకాలను ఎలా వ్రాసుకోవాలి , సమాఖ్య కు రీసోర్స్ పర్సన్ ఎంపిక , స్లమ్ సమాఖ్య విధులు బాధ్యతలు, సభ్యత్వ రుసుము మరియు నెల వారి పొదుపులను ఎలా చేసుకోవాలి మరియు సమాఖ్యకు వచ్చే నిధులను ఏ విధము గా ఖర్చు చేసుకోవాలి , సమాఖ్యలో వున్న సబ్ కమిటి ల ఎంపిక , వాటికి శిక్షణ కార్యక్రమాలను మరియు రీసోర్సు పర్సన్ శిక్షణ కార్యక్రమాలను చేసుకోవడానికి ప్రతి స్లమ్ సమాఖ్యకు రూ.7500/- లను దీన్ దయాళ్ అంత్యోదయ యోజనా జాతీయ పట్టణ జీవనోపాధుల పథకం (ఎన్. యు. ఎల్ . ఎమ్) మేరకు ఈ సంవత్సరానికి జిల్లాల వారిగా క్రింద పట్టిక లో చూపిన విధంగా నిధుల మొత్తము మంజూరు చేయడమైనది .

| వ. సం. | జిల్లా పేరు | స్లమ్ సమైఖ్యల సంఖ్య | ఒక్క సమైఖ్య కు @ 7500/- | మొత్తము |
|---|---|---|---|---|
| 1 | అనంతపురం | 375 | 7500*375 | 2812500 |
| 2 | చిత్తూరు | 295 | 7500*295 | 2212500 |
| 3 | కడప | 259 | 7500*259 | 1942500 |
| 4 | కర్నూలు | 456 | 7500*456 | 3420000 |
| 5 | నెల్లూరు | 232 | 7500*232 | 1740000 |
| 6 | ప్రకాశం | 187 | 7500*187 | 1402500 |
| 7 | గుంటూరు | 455 | 7500*455 | 3412500 |
| 8 | కృష్ణ | 144 | 7500*144 | 1080000 |
| 9 | వెస్ట్ గోదావరి | 185 | 7500*185 | 1387500 |
| 10 | ఈస్ట్ గోదావరి | 344 | 7500*344 | 2580000 |
| 11 | విశాఖపట్నం | 69 | 7500*69 | 517500 |
| 12 | విజయనగరం | 160 | 7500*160 | 1200000 |
| 13 | శ్రీకాకుళం | 56 | 7500*56 | 420000 |
| 14 | వి.యం.సి. | 375 | 7500*375 | 2812500 |
| 15 | జి.వి.యం.సి | 908 | 7500*908 | 6810000 |
| **మొత్తము** | | **4500** | **7500*4500** | **33750000** |

కావునా మెప్మా ఫైనాన్స్ మేనేజర్ వారు **2016-17** సంవత్సరానికి స్లమ్ సమైఖ్యల బలోపేతానికి సంభందించి **4500** స్లమ్ సమైఖ్యలకు ఒక్కొక్క స్లమ్ సమూఖ్యకు రూ.7500/- ప్రకారం రూ .3,37,50,000/-(మూడు కోట్ల ముప్పై ఏడు లక్షల యాభై వేల రూపాయలు) ను మెప్మా నుండి అన్ని జిల్లాల డి.పి.యమ్. యూనిట్ల కు ఎస్.యమ్.ఐ.డి కంపోనేంట్ నుండి ఇ-ట్రాన్స్ఫర్ ద్వార నిధులను విడుదల చేయవలసినది గా అదేశించడమైనది.

మిషన్ డైరెక్టర్, మెప్మా